ప్రైవేటు ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలి



మాట్లాడుతున్న మాధవరం నర్సింహారావు

హస్తినాపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మాధవరం నర్సింహారావు డిమాండ్ చేశారు. ఆదివారం హస్తినాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు వైరల్ ఫీవర్‌తో ఆసుపత్రులలో చేరితే వైద్యం పేరుతో లక్షలాది రూపాయాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆసుపత్రులు, క్లినిక్‌లను జిల్లా వైద్యాధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నవీన్ కుమార్, ఎండీ యూసుఫ్, ఎం.శివ, నాగరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహా

లింగోజిగూడ: బస్తీల్లోని సమస్యలు పరిష్కరించడంతో అధికారులు విఫలమయ్యారని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహా ఆరోపించారు. సీపీఐ మన్సూరాబాద్ డివిజన్ శాఖ సమావేశం ఆదివారం సరూర్‌నగర్ మండల సహాయ కార్యదర్శి కందుల సుధాకర్ అధ్యక్షతన న్యూనాగోల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసింహా మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వినాయక ఉత్సవాల నేపథ్యంలో కాలనీలలో వీధి లైట్ల సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ నెల 10న నిర్వహించే ఐలమ్మ వర్ధంతిని విజయవంతం చేయాలని కోరారు. రాములు గౌడ్, అనిత, లింగస్వామి, శోభ, పార్వతమ్మ, స్వామి పాల్గొన్నారు.


లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మన్సూరాబాద్: హయత్‌నగర్ పరిధి లెక్చరర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ మైన్స్, ఇసుక లారీ ఓనర్స్ అసోయేషన్ కార్యాలయాన్ని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సలీం ఆదివారం ప్రారంభించారు. మైన్స్, ఇసుక లారీ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సుర్వీ దామోదర్ కార్యవర్గ కమిటీ సభ్యులను ప్రకటించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా యాదగిరిగౌడ్, కార్య నిర్వాహక అధ్యక్షుడిగా శేఖర్‌రెడ్డి, కార్యదర్శులుగా కొలను వెంకట్‌రెడ్డి, జక్కుల వెంకటేష్‌యాదవ్, మధు, కార్యవర్గ సభ్యుడిగా అంజయ్యగౌడ్ నియమించారు.

విద్యుదాఘాతంతో వినాయక మండపం దగ్ధం



చైతన్యపురి: విద్యుదాఘాతంతో వినాయక మండపం దగ్ధమైన ఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పీఅండ్‌టీ కాలనీలో కొందరు యువకులు గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం మండపాన్ని ఏర్పాటు చేశారు. వినూత్నంగా ఉండాలని దూదితో మండపంలో డెకరేషన్ చేసి గణపతి విగ్రహాన్ని తీసుకొచ్చి పెట్టారు. శనివారం సాయంత్రం పూజ ప్రారంభానికి ముందు విద్యుదాఘాతం సంభవించింది. క్షణాల్లో మంటలు వ్యాపించి మండపం కాలి బూడిదైయింది. అదృష్టవశాత్తూ మండపంతో ఎవరూ లేకపోవడంలో పెను ప్రమాదం తప్పింది.

ఉత్సవాలకు ఇబ్బందులు రానివ్వొద్దు



అధికారులకు సూచనలు చేస్తున్న వంగ మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: చంపాపేట డివిజన్‌లో గణపతుల నవరాత్రుల ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్కిల్, విద్యుత్, శానిటేషన్, వాటర్ వర్క్స్ సిబ్బంది వ్యవహరించాలని స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి కోరారు.ఆదివారం ఆయన డివిజన్ పరిధిలోని పలు గణపతి మండపాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. శుభోదయ కాలనీలో కాలం చెల్లిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. బసంత్, నగేష్, బాలు, సాయితేజ, నాగరాజు, రాజు, శంకర్ పాల్గొన్నారు.

నిమజ్జన కొలను పరిశీలన



కొలనును పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: అన్ని వసతులతో మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలోని నిమజ్జన కొలను ఏర్పాట్లు చేసినట్లు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. నిమజ్జన కొలను ప్రాంతాన్ని ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మన్సూరాబాద్ పరిసర ప్రాంతాల మండపాల నిర్వాహకులు వినాయకులను కొలనులో నిమజ్జనం చేసుకోవాలని కోరారు. నిమజ్జన కొలనుకు తరలివచ్చే గణనాథులకు రోడ్డు సాఫీగా ఉండేలా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈయన వెంట నాంపల్లి రామేశ్వర్, వేమన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కవితారెడ్డి ఉన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు..



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జనానికీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, ఎలక్ట్రికల్, పోలీస్ తదితర శాఖల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సరూర్‌నగర్ కట్టపై ప్రత్యేక టవర్లు ఏర్పాటు చేసి ఫ్లడ్‌లైట్లు అమర్చుతున్నారు. చెరువులో పూడికతీత పనులు చేపట్టారు. ఇప్పటికే భక్తులు తమ ఇళ్లల్లో పూజలు చేసిన గణపతి విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొస్తున్నారు. –చైతన్యపురి



వ్యర్థాలను తరలిస్తున్న సిబ్బంది



చెరువు కట్టపై ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్

పూజలందుకోవయ్యా.. బొజ్జ గణపయ్య

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా మొదలయ్యాయి. గణనాథుడికి ఇష్టమైన కుడుములు, పిండితో చేసిన పాయసాన్ని భక్తులు నైవేద్యంగా సమర్పించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు గణపతి మండపాల వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. జై బోలో గణేష్ మహరాజ్‌కీ అనే భక్తి నినాదాలతో బస్తీలు, కాలనీలు మార్మోగాయి.

- ఎల్‌బీనగర్, మలక్‌పేటజోన్ల బృందం



సరూర్‌నగర్ వెంకటేశ్వర కాలనీలో..



సైదాబాద్‌లో కొలువుదీరిన త్రిముఖ గణనాథుడు



వినాయక పూజల్లో పాల్గొన్న వినోద్, వెంకటరమణ



కుర్మగూడ హనుమాన్ దేవాలయంలో...



ఆర్‌కేపురంలోని అల్కాపురి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



వాసవి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



కృష్ణతులసినగర్‌లో వినాయక పూజల్లో పాల్గొన్న కాలనీవాసులు



అక్బర్‌బాగ్‌లో..



గణపయ్యకు పూజలు చేస్తున్న సతీష్‌కుమార్‌గౌడ్ దంపతులు



ఎఫ్‌సీఐకాలనీలో పూజలు నిర్వహించిన వెంకటేశ్వర్‌రెడ్డి



మన్సూరాబాద్ కాస్మోపాలిటన్ కాలనీలో..



ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పవన్‌కుమార్



రాజ్‌భవన్‌లో జరిగిన పూజలో గవర్నర్‌తో వేములయ్యగౌడ్



గణేష్‌వీరాంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో..



సాహెబ్‌నగర్‌లో..



కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో గణపతి హోమం

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమోటా రూ.19, వంకాయ రూ.40, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.15, క్యారెట్ రూ.55, దొండ రూ.40, ఆలుగడ్డ రూ.38, ఉల్లిగడ్డ రూ.44, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ17, పొట్లకాయ రూ.28, అరటికాయ రూ.28, అర్వి రూ.45, మునగ రూ.28, చిలుకడ దుంప రూ.55, బీట్‌రూట్ రూ.23, కీర రూ.28, బీన్స్ రూ.85, క్యాప్సికమ్ రూ.60. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

రేపటి నుంచి క్రీడా పోటీలు ప్రారంభం

మలక్‌పేట: హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 19 ఏళ్లలోపు బాలురు, బాలికలకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మలక్‌పేట బాలుర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ పి.జక్కయ్య తెలిపారు.ఈ నెల 10 దోమలగూడ జీ.సీ.పీ.ఈ.లో 68వ, ఎస్.జీ.ఎఫ్ ఇంటర్ జూనియర్ కాలేజ్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, హాకీ టోర్నమెంట్ (2024–25) మంగళవారం ఉ.11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

సైదాబాద్: రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..చంపాపేట బృందావన్ కాలనీలో నివసించే తాండ్ర ఎల్లయ్య (60) శుక్రవారం రాత్రి ఎంఎస్‌ఆర్ గార్డెన్ వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా దూసుకొచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. గమనించిన స్థానికులు 108కు ఫోన్ చేయగా అక్కడికొచ్చిన వైద్య సిబ్బంది పరిశీలించగా ఎల్లయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి కుమారుడు తాండ్ర రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: మహిళలు ఆర్థికంగా ఎదగాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మూసారంబాగ్ డివిజన్ సలీంనగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ సెంటర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 50 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అదే విధంగా శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుటుంబానికి చేయూత అందించడానికి టైలరింగ్ దోహదపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి నజీమా షరీఫ్, పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మన్సూరాబాద్: డివిజన్ పరిధి మధురానగర్‌కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ కమ్యూనిటీహాల్లో సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆర్‌కే భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సత్తయ్య, కోశాధికారిగా రఘుపతి, ముఖ్య సలహాదారులుగా వెంకటేశ్వర్లు, రామలింగం, చంద్రశేఖర్‌రెడ్డి, కుమారస్వామి, కిష్టయ్య, వర్కింగ్ ప్రసిడెంట్లుగా ఎస్.భూపాల్‌రెడ్డి, మల్లేషం, మహేందర్ రెడ్డి, రమణ, ఉపాధ్యక్షులుగా బాలగంగాధర్‌రెడ్డి, సంతోష్, లింగయ్య, పూర్ణచందర్, యాదగిరితో పాటు సభ్యులను ఎన్నుకున్నట్లు భూపాల్‌రెడ్డి తెలిపారు.

శుభాకాంక్షలు, సన్మానాలు



మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి



మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జితేందర్

దిల్‌సుఖ్‌నగర్: టీపీసీసీ అధ్యక్షుడికి నియమితులైన బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌కు ఆదివారం రాష్ట్ర పీసీసీ కార్యవర్గ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. గణేష్ నేత, మధుసూదన్‌రావు, ధన్‌రాజ్‌గౌడ్, రమేష్, జగన్, వెంకటేష్ పాల్గొన్నారు.

చంపాపేట: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన మహేష్‌కుమార్ కుమార్ గౌడ్‌ను ఆదివారం చంపాపేటకు చెందిన ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో పలువురు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, వాజీద్ మోహక్, సద్గుణ రావు, సురేందర్, శకుంతలరెడ్డి, సురేష్, శ్రీను, ప్రకాష్, కృష్ణ పాల్గొన్నారు.

మన్సూరాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా నియమకమైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఎల్‌బీనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ పర్వేజ్ ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

శివాజీ విగ్రహం ఏర్పాటుకు యత్నం

అడ్డుకున్న పోలీసులు



ధర్నా చేస్తున్న వారిని చెదరగొడుతున్న పోలీసులు

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ చింతలకుంట వద్ద శనివారం కొందరు ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి యత్నించగా అనుమతి లేదంటూ జీహెచ్ఎంసీ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అడ్డుకుని విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. శివాజీ అభిమానులు, బీజేవైఎం నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.

దివ్యాంగులకు బస్ పాస్‌ల అందజేత



చైతన్యపురి: హయత్‌నగర్ లయన్స్ క్లబ్ సహకారంతో దివ్యాంగులకు ఉచితంగా బస్ పాస్‌లు అందజేశారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్–2 డిపో ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 200 మందికి ఉచితంగా బస్ పాస్‌లు అందజేశారు. లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ త్రిలోక్‌నాథ్‌రెడ్డి, కార్యదర్శి మల్లారెడి స్వామి, దివ్య, రమాదేవి, అంజయ్య, శివరాజ్ పాల్గొన్నారు.

యువకుడిపై కత్తితో దాడి

లింగోజిగూడ: అర్ధరాత్రి యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..హయత్‌నగర్ ప్రియదర్శిని కాలనీలో నివాసముండే కొలన్ సాయికుమార్ తన స్నేహితులు చిడుగుల వంశీ, సూరిపల్లి సాయిరామ్, సాయినాథ్, ప్రణీత్, నిఖిల్‌తో కలిసి శనివారం రాత్రి 11.30 సమయంలో తొర్రూర్ ఎక్స్ రోడ్డు వద్ద టిఫిన్ చేస్తుండగా పక్కన ఉన్న గల్లీ నుంచి స్కూటీపై ముగ్గురు యువకులు వచ్చి సాయికుమార్‌తో గొడవ పెట్టుకున్నారు.మాటా మాటా పెరగడంతో ఓ యువకుడు సాయికుమార్‌పై కత్తితో దాడి చేయగా గాయపడ్డాడు. సాయికుమార్ సోదరుడు కొలన్ విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.